క్లుప్తంగా

నేటి నుంచి కబడ్డీ టోర్నీ షురూ



కబడ్డీ కోర్టులను సిద్ధం చేస్తున్న సిబ్బంది

కొల్చారం(నర్సాపూర్): మండలంలోని రంగంపేట ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో సోమవారం నుంచి రెండు రోజుల పాటు జిల్లా స్థాయి స్కూల్ గేమ్స్ ఫెడరేషన్(ఎస్‌జీఎఫ్) కబడ్డీ పోటీలు షురూ కానున్నాయి. అండర్ 17, అండర్ 14 విభాగాల్లో నిర్వహించే ఈ కబడ్డీ పోటీలకు జిల్లా స్థాయి నుంచి బాలుర విభాగంలో 42 జట్లు, బాలికల విభాగంలో 42 జట్లు పోటీ పడనున్నాయి. ఇందుకోసం ఆదివారం క్రీడామైదానాన్ని ఆటకు సిద్ధం చేశారు. రెండు కోర్టులను క్రీడల కోసం తీర్చిదిద్దారు. క్రీడల్లో పాల్గొనే క్రీడాకారులకు అవసరమైన అన్ని సౌకర్యాలను దాతల సహకారంతో కల్పిస్తున్నట్లు పీడీ శ్రీధర్ రెడ్డి తెలిపారు. క్రీడలను జిల్లా స్థాయి అధికారులు హాజరై ప్రారంభించనున్నట్లు పేర్కొన్నారు.

చిల్వేరలో రక్తదానం



రక్తదానం చేస్తున్న యువత

అల్లాదుర్గం(మెదక్): మండల పరిధిలోని చిల్వేర గ్రామ మహరాజ్ గణేశ్ మండలి ఆధ్వర్యంలో ఆదివారం రక్తదాన శిబిరం నిర్వహించారు. ఇందులో 50 మంది తమ రక్తాన్ని దానం చేశారు. ఈ కార్యక్రమంలో మహరాజ్ గణేశ్ మండలి సభ్యులు కొండ భరత్, శ్యామల రాజ్‌కుమార్, సంగమేశ్వర్, సురేశ్‌గుప్తా, అంజగౌడ్, కిరణ్, యాదయ్య, మల్లయ్య, మల్లప్ప తదితరులు పాల్గొన్నారు.

అలరించిన ఆటల పోటీలు



ఆటల పోటీలను నిర్వహిస్తున్న నిర్వాహకులు

రేగోడ్(మెదక్): గణేశ్ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా మండల కేంద్రంలో నోబుల్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆదివారం చిన్నారులకు ఆటలు, పాటల పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో గ్రామంలోని సుమారు వందమంది చిన్నారులు ఉల్లాసంగా పాల్గొన్నారు. విజేతలకు యూత్ అసోసియేషన్ సభ్యులు బహుమతులను అందజేశారు. కార్యక్రమంలో పీఏసీఎస్ డైరెక్టర్ నాగేందర్‌రావు కులకర్ణి, కల్లేటి వినయ్ గుప్తా, యూత్ అసోసియేషన్ బాధ్యులు సుమన్, మహేశ్, వినయ్, సతీశ్, శ్రీకాంత్, లక్ష్మీకాంత్, శేఖర్, జగదీష్, ధర్మచందర్ తదితరులు పాల్గొన్నారు. అదే విధంగా జగిర్యాలలో గణేశ్ ఉత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి.

ప్రశాంత వాతావరణంలో నిమజ్జనం జరుపుకోవాలి



గ్రామస్తులతో మాట్లాడుతున్న ఎస్‌ఐ

కొల్చారం(నర్సాపూర్): వినాయకుడి నిమజ్జనం ప్రజలందరూ ఉత్సాహంగా ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని కొల్చారం ఎస్‌ఐ మహమ్మద్ గౌస్ పేర్కొన్నారు. ఆదివారం మండల కేంద్రంలో గ్రామ పంచాయతీ వద్ద అక్కడి ప్రజాప్రతినిధులు, యువజన సంఘాల సభ్యులతో సమావేశం నిర్వహించారు. నిమజ్జన కార్యక్రమానికి అవసరమైన భద్రత కల్పించడం కోసం ప్రతీ ఒక్కరు తమకు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ చెన్నయ్య, కారోబార్ ప్రభాకర్, రాజా గౌడ్, సంగమేశ్వర్, తదితరులు పాల్గొన్నారు.

నిత్యావసర సరుకుల పంపిణీ

కౌడిపల్లి(నర్సాపూర్): మండల కేంద్రం కౌడిపల్లి గ్రామ పంచాయతీ కార్మికులకు ఆశిరెడ్డి మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో అతని మనుమరాలు అడ్వకేట్ నందినిశ్రద్ధారెడ్డి నిత్యావసర సరుకులు పంపిణీ చేశారు. దివంగత మాజీ జెడ్పీవైస్ చైర్మన్ చిలుముల ఆశిరెడ్డి వర్ధంతి సందర్భంగా గ్రామాన్ని శుభ్రం చేసే 15 మంది కార్మికులకు నిత్యావసర వస్తువులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ పద్మానర్సింహరెడ్డి, మండల సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు వెంకటేశ్వర్‌రెడ్డి, నాయకులు నర్సింహరెడ్డి, మోహన్‌రెడ్డి, వార్డు సభ్యులు పాల్గొన్నారు.

డ్రైనేజీ అస్తవ్యస్తం
సమస్యలే సమస్తం

పట్టణంలోని పలు కాలనీల్లో డ్రైనేజీ వ్యవస్థ అధ్వానంగా మారింది. మురుగునీరు ఇళ్ల మధ్యన పారుతుంది. దీంతో దోమలు విజృంభించి, దుర్గంధం వెదజల్లుతోంది. ఫలితంగా కాలనీల్లో ప్రజలు సీజనల్ వ్యాధుల బారిన పడుతున్నారు. – తూప్రాన్

- ఇళ్ల మధ్య మురుగు
- రోగాల బారిన పట్టణ ప్రజలు
- పట్టించుకోని మున్సిపల్ అధికారులు

మున్సిపాలిటీ పరిధిలోని కాలనీల్లో ఇళ్ల మధ్య మురుగునీరు ప్రవహిస్తుంది. దీంతో కాలనీవాసులు అనేక ఇబ్బందులు పడుతున్నారు. దినదినం పట్టణం విస్తరిస్తున్నా.. అందుకు అనుగుణంగా మున్సిపల్ అధికారులు చర్యలు చేపట్టడం లేదు. సీఎం కేసీఆర్ సొంత నియోజకవర్గంలోని తూప్రాన్ మున్సిపాలిటీలో అంతర్గత రోడ్లు, డ్రైనేజీ అస్తవ్యస్తంగా ఉండడంతో ప్రభుత్వాన్ని ప్రజలు విమర్శిస్తున్నారు. మున్సిపల్ అధికారులు పన్నుల వసూళ్ల మీద చూపిన శ్రద్ధ.. సమస్యలపై చూపడం లేదని ప్రజలు ఆరోపిస్తున్నారు. ఇటీవల ప్రభుత్వం పట్టణ అభివృద్ధి కోసం రూ.22 కోట్లు కేటాయించింది. ఈ నిధులతో కాలనీల్లో నూతనంగా సీసీ రోడ్లు, డ్రైనేజీ పనులు చేపట్టాల్సిన అధికారులు గతంలో ఉన్న రోడ్లపైనే తిరిగి రోడ్లు వేస్తున్నారు. ముఖ్యంగా పట్టణంలోని 5, 6, 12, 4, 8 వార్డుల్లో సమస్యలు అధికంగా ఉన్నాయి. ఇదిలా ఉంటే సీఎం కేసీఆర్ మెదక్ పట్టణానికి వచ్చిన సందర్భంగా మున్సిపల్‌కు రూ.25 కోట్లు మంజూరు చేశారు. కానీ ఆ నిధులు ఏం చేశారని పలువురు ప్రశ్నిస్తున్నారు.



తూప్రాన్‌లో ఇళ్ల మధ్య చేరిన మురుగునీరు

ప్రస్తుతం సీజనల్ వ్యాధులతో నిత్యం ప్రభుత్వ ఆస్పత్రికి వచ్చే రోగుల సంఖ్య పెరుగుతుందని, సామాజిక ఆస్పత్రికి జ్వరాలు, జలుబు, కీళ్ల నొప్పులు, వాంతులు, వీరోచనలు తదితర సమస్యలతో సుమారు 450 వరకు ఓపీ ఉంటుందని ఆస్పత్రి సూపరింటెండెంట్ అమర్‌సింగ్ తెలిపారు. ఇందులో నెల రోజుల్లో 10 డెంగీ, 60 టైఫాయిడ్ కేసులు నమోదు అయినట్లు వివరించారు.

సాక్షి విజిట్



మురుగుతో దారి అధ్వానం

పేదల ఆరోగ్యమే ప్రభుత్వ ధ్యేయం

- నారాయణఖేడ్ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి

పెద్దశంకరంపేట(మెదక్): పేదల ఆరోగ్యానికి ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపడుతుందని నారాయణఖేడ్ ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి అన్నారు. ఆదివారం నారాయణఖేడ్‌లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా మంజూరైన చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు. కమలాపూర్ గ్రామానికి చెందిన యేసయ్యకు రూ.20వేలు, వీరోజిపల్లికి చెందిన ప్రభాకర్‌కు రూ.60 వేలు, మల్లయ్యకు రూ.32 వేలు మూసాపేటకు చెందిన మంజులకు రూ.12 వేలు, పెద్దశంకరంపేటకు చెందిన కవితకు రూ.10 వేలు, గోపని వెంకటాపూర్ గ్రామానికి చెందిన రామమ్మకు రూ.42 వేల చెక్కులను ఎమ్మెల్యే అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ జంగం శ్రీనివాస్, బీఆర్‌ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు మురళి పంతులు, ఎంపీటీసీ వీణ సుభాశ్ గౌడ్, కోఆప్షన్ సభ్యులు యాదుల్‌హుస్సేన్, సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు కుంట్ల రాములు, కురుమసంఘం జిల్లా అధ్యక్షుడు గంగారం, నాయకులు రవీందర్, అంజయ్య, పున్నయ్య, వెంకటరెడ్డి, నర్సింలు, అడివయ్య, రామగౌడ్‌తో పాటు తదితరులు పాల్గొన్నారు.



పెద్దశంకరంపేట(మెదక్): చెక్కు అందిస్తున్న ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి

చేగుంట(తూప్రాన్): మండలంలోని పలు గ్రామాల్లో బాధితులకు మంజూరైన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను ఆదివారం బీజేపీ నాయకులు అందించారు. కార్యక్రమంలో బూత్ అధ్యక్షురాలు రమ్య, శోభన్, మహిళామోర్చా ప్రధాన కార్యదర్శి జ్యోతి, వెంకటేశ్, శేఖర్‌గౌడ్, గణేశ్, శ్రీకాంత్, చంటూ, స్వామి తదితరులు పాల్గొన్నారు.

రోగాలతో బాధ పడుతున్నా.. పట్టించుకోరా?



తాగునీటి ట్యాంకు వద్ద మురుగును చూపుతున్న తండావాసులు

- లింగ్సాన్‌పల్లి తండా వాసుల ఆవేదన

హవేళిఘణాపూర్(మెదక్): ప్రస్తుతం వర్షాకాల సీజన్‌లో తాగునీటి ట్యాంకుతో పాటు తండాలో మురికి కాల్వలు పరిశుభ్రం చేసి, బ్లీచింగ్ పౌడర్ చల్లకపోవడంతో దోమలు వ్యాప్తి చెంది అనారోగ్యానికి గురవుతున్నామని తండావాసులు ఆరోపిస్తున్నారు. ఈ విషయంపై గ్రామ సర్పంచ్‌కు విన్నవించినా.. పట్టించుకోవడం లేదని ఆరోపించారు. దీంతో తమ తండాలో డెంగీ, మలేరియా జ్వరాల బారీనపడుతూ వేలాది రూపాయలు ఖర్చు చేసుకోవడంతో పాటు రోగాల పాలవుతున్నామని తండావాసులు పేర్కొన్నారు. అధికారులు తండాలో దోమల నివారణకు చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

ఆలయాల్లో భక్తుల ప్రత్యేక పూజలు



కౌడిపల్లి(నర్సాపూర్): నల్లపోచమ్మను దర్శించుకుంటున్న భక్తులు



చిలప్‌చెడ్(నర్సాపూర్): అమ్మవారిని దర్శించుకుంటున్న భక్తులు

చిలప్‌చెడ్(నర్సాపూర్): చాముండేశ్వరి అమ్మవారితో పాటు, బ్రహ్మి, కాళి, వైష్ణవి అమ్మవార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించామని ఆలయ అర్చకులు తెలిపారు. ఆదివారం మండలంలోని చిటుకుల్ శివారులోవెలసిన శ్రీ చాముండేశ్వరి ఆలయంలో అమ్మవార్లను భక్తులు దర్శించుకున్నారు.

కౌడిపల్లి(నర్సాపూర్): మండలంలోని తునికి నల్లపోమ్మ ఆలయంలో అమ్మవారిని పుష్పాలతో అలంకరించి ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ అర్చకులు శివప్ప, రాజేశ్ అమ్మవారికి పంచామృతాలతో అభిషేకం చేసి పూలు, పండ్లతో అలంకరించారు. అనంతరం వివిధ జిల్లాల నుంచి వచ్చిన భక్తులు అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. భక్తులతో నల్లపోచమ్మ ఆలయం కిటకిటలాడింది. ఈఓ మోహన్‌రెడ్డి, ఆలయ కమిటీ చైర్మన్ గోపాల్‌రెడ్డి, అధికారులు, ధర్మకర్తలు భక్తులకు ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు చేశారు.

శివ్వంపేట(నర్సాపూర్): సికింద్లాపూర్ లక్ష్మీనర్సింహస్వామిని భక్తులు అధిక సంఖ్యలో దర్శించుకున్నారు. అనంతరం దేవాలయం పరిసరాల్లో వన భోజనాలు చేశారు. ఆలయ అర్చకుడు ధనుంజయ శర్మ ఆధ్వర్యంలో పూజలు నిర్వహించారు.

అసైన్డ్ భూముల రైతులకు రుణాలు ఇవ్వాలి

చిలప్‌చెడ్(నర్సాపూర్): అసైన్డ్ భూములు ఉన్న రైతులకు సహకార సంఘాలు, బ్యాంకుల ద్వారా లభించే పంట రుణాలు తీసుకునే అవకాశం కల్పించాలని మండల రైతు సమన్వయ కర్త రాజిరెడ్డి అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అసైన్డ్ భూములకు ధరణి ఆప్షన్ లేకపోవడంతో రైతులు రుణాలు పొందలేకపోతున్నారన్నారు. గతంలో అసైన్డ్ భూములు ఉన్న రైతులకు రుణాలు ఇచ్చిన బ్యాంకు అధికారులు, ప్రస్తుతం ఇవ్వలేమని చెప్పడం సమంజసం కాదన్నారు. రైతులకు సైతం పంట రుణాలు తప్పనిసరిగా ఇవ్వాలన్నారు.

ఎంపీ పరామర్శ



బాధిత కుటుంబ సభ్యులను పరామర్శిస్తున్న ఎంపీ కొత్త ప్రభాకర్‌రెడ్డి

చేగుంట(తూప్రాన్): మండలంలోని పోలంపల్లి గ్రామంలో ఇటీవల మృతి చెందిన మాజీ ఎమ్మెల్యే ఆర్‌ఎస్ వాసురెడ్డి కుటుంబీకులను ఎంపీ ప్రభాకర్‌రెడ్డి ఆదివారం పరామర్శించారు. చేగుంటలో నిర్వహించిన మండల స్థాయి క్రికెట్ టోర్నీ ముగింపులో విజేతలకు బహుమతులు అందించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌ల ఫోరం మండలాధ్యక్షుడు శ్రీనివాస్, మండలాధ్యక్షుడు వెంగళరావు, జెడ్పీటీసీ శ్రీనివాస్, తానీషా పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించాలని వినతి



అంబేడ్కర్ విగ్రహానికి వినతిపత్రం అందిస్తున్న అంగన్‌వాడీ టీచర్లు, ఆయాలు

నర్సాపూర్: అంగన్‌వాడీ టీచర్లు, ఆయాలు తమ నిరవధిక సమ్మెలో భాగంగా ఆదివారం సమస్యలు పరిష్కరించాలని పట్టణంలోని పిల్లల పార్కులో ఉన్న అంబేడ్కర్ విగ్రహానికి వినతిపత్రం అందజేశారు. తమ ఉద్యోగాలు పర్మినెంట్ చేయాలని, కనీస వేతనాలు అమలు చేయాలని వారు చేపట్టిన నిరవధిక సమ్మె ఆదివారం నాటికి 14వ రోజుకు చేరింది. కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు నాగరాజు, అంగన్‌వాడీ టీచర్స్ అండ్ హెల్పర్ల సంఘం జిల్లా అధ్యక్షురాలు అన్నపూర్ణ, ఇతర ప్రతినిధులు సుమిత్ర, రాజేశ్వరీ, మంజుల, నాగరాణి, షహనాజ్, యాదమ్మ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ కోవర్టులపై ఫిర్యాదు

పాపన్నపేట(మెదక్): జిల్లాలో కాంగ్రెస్ పార్టీని నడిపించాల్సిన నాయకులు, బీఆర్‌ఎస్ నాయకులతో కుమ్మక్కవడంతో అధిష్టానానికి ఫిర్యాదు చేస్తామని మండల కాంగ్రెస్ సీనియర్ నాయకుడు పంతులు భూమన్న తెలిపారు.

సంక్షిప్త వార్తలు

◆ ప్రొసిడింగ్ అందజేత



నిజాంపేట(మెదక్): మండల పరిధిలోని నగరం గ్రామంలో వడ్డెర సంఘం కమిటీ హాల్‌కు ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి స్వగృహంలో ప్రొసిడింగ్ అందజేశారు. ఈ మేరకు ఆదివారం నగరం గ్రామానికి చెందిన వడ్డెర కులస్తులు ఎమ్మెల్యేని కలిసి విన్నవించుకోగా ఆమె కమిటీ నిర్మాణానికి రూ. 5 లక్షల ప్రొసిడింగ్ పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ సిద్ధరాములు, మండల బీఆర్‌ఎస్ అధ్యక్షుడు సుధాకర్‌రెడ్డి, గ్రామ సర్పంచ్ గేమ్ సింగ్, ఉప సర్పంచ్ ఉపలయ్య, బీఆర్‌ఎస్ గ్రామాధ్యక్షుడు సుభాశ్, సరేశ్ బాబు, వార్డ్ మెంబర్ కనకరాజు తదితరులు పాల్గొన్నారు.

◆ స్వచ్ఛతే లక్ష్యం



మనోహరాబాద్(తూప్రాన్): మండలంలోని కూచారంలో నేచర్ ఐకాన్ యువత ఆధ్వర్యంలో ఆదివారం స్వచ్ఛభారత్ నిర్వహించారు. ఈ సందర్భంగా 284వ వారంలో భాగంగా 1వ వార్డులో పరిసరాలను శుభ్రం చేశారు.

◆ ఆలయ నిర్మాణానికి విరాళం

వెల్దుర్తి(తూప్రాన్): మండలంలోని అందుగులపల్లి గ్రామంలో హనుమాన్ దేవాలయ పునఃనిర్మాణ పనులు జోరుగా కొనసాగుతున్నాయి. ఆలయ నిర్మాణానికి సంబంధించి గ్రామస్తులు శివ్వంపేట జెడ్పీటీసీ మహేశ్‌గుప్తాను ఆదివారం మర్యాదపూర్వకంగా కలిశారు. దీంతో తనవంతు సాయంగా జెడ్పీటీసీ రూ.30 వేలు విరాళం అందజేశారు. కార్యక్రమంలో మల్లేశం గౌడ్, వెంకటేశం, కుమార్ తదితరులు ఉన్నారు.

◆ బీఆర్‌ఎస్‌లో చేరిక



టేక్మాల్(మెదక్): మండల కేంద్రం టేక్మాల్ గ్రామానికి చెందిన చింత రమేశ్ కాంగ్రెస్ నుంచి బీఆర్‌ఎస్‌లోకి ఎమ్మెల్యే క్రాంతికిరణ్ సమక్షంలో చేరారు.

◆ ఎమ్మెల్యే మదన్‌రెడ్డికే బీఆర్‌ఎస్ టికెట్ ఇవ్వాలి

కౌడిపల్లి(నర్సాపూర్): నర్సాపూర్ నియోజకవర్గం బీఆర్‌ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా మరోసారి మదన్‌రెడ్డికే అధిష్టానం టికెట్ ఇవ్వాలని బీఆర్‌ఎస్ మండల యూత్ అధ్యక్షుడు చంద్రం కృష్ణాగౌడ్, రాజిపేట మాజీ సర్పంచ్ మహ్మద్ పాషా డిమాండ్ చేశారు. ఆదివారం కౌడిపల్లిలో మండల బీఆర్‌ఎస్ సోషల్ మీడియా ఆధ్వర్యంలో వారు మాట్లాడుతూ.. ఎమ్మెల్యే మదన్‌రెడ్డి ప్రజల అభిమానంతో రెండుసార్లు భారీ మెజార్టీతో గెలుపొందినట్లు చెప్పారు. నియోజకవర్గం అభివృద్ధికి ఎమ్మెల్యే ఎంతో కృషి చేసినట్లు చెప్పారు. కార్యక్రమంలో రాజిపేట సర్పంచ్ లింగంగౌడ్, ముర్తాజీపల్లి, మహ్మద్‌నగర్ ఉపసర్పంచ్‌లు వెంకటేశం, ఫారుక్, నల్లపోచమ్మ ఆలయం డైరెక్టర్ దుర్గయ్య, ఆత్మకమిటీ డైరెక్టర్ రాజు, శ్రీనివాస్‌గుప్తా, బాబర్, సర్దార్, అజారుద్దీన్, సతీశ్, చీమల పెంటయ్య, రవి తదితరులు పాల్గొన్నారు.

◆ ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్‌ను కలిసిన సొసైటీ చైర్మన్

చేగుంట(తూప్రాన్): రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్యను రెడ్డిపల్లి సొసైటీ చైర్మన్ మ్యాకల పరమేశ్ ఆదివారం హైదరాబాద్‌లో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో రుక్మాపూర్ నాయకులు అశోక్, మైలారం స్వామి, సిద్ధయ్య, తదితరులు ఉన్నారు.

◆ గ్రామాల అభివృద్ధికి కృషి



శివ్వంపేట(నర్సాపూర్): గ్రామాల అభివృద్ధికి తనవంతు కృషి చేస్తానని జెడ్పీటీసీ పబ్బ మహేశ్‌గుప్తా అన్నారు. మండల పరిధిలోని సికింద్లాపూర్ గ్రామంలో తన సొంత నిధులతో ఏర్పాటు చేయించిన ఎల్‌ఈడీ లైట్లను ఆదివారం ఆయన ప్రారంభించారు. సొంత నిధులతో తాగునీటి ఎద్దడి నివారణకు బోరుబావులు తవ్వించడంతో పాటు ఎల్‌ఈడీ లైట్ల ఏర్పాటుకు కృషి చేశానని చెప్పారు. సర్పంచ్ సుధాకర్‌రెడ్డి, ఎంపీటీసీ నర్సింహారెడ్డి తదితరులు ఉన్నారు. అలాగే మండల పరిధిలోని గంగాయిపల్లిలో అనారోగ్యంతో మృతి చెందిన బాధిత కుటుంబాలను పరామర్శించారు. తనవంతు సాయంగా ఒక్కొక్కరికీ రూ.5 వేల నగదు, నిత్యావసర సరుకులు అందజేశారు.

మొక్కల పంపిణీ

తూప్రాన్: మున్సిపల్ పరిధిలోని రెండో వార్డులో కౌన్సిలర్ మామిడి వెంకటేశ్ ఆధ్వర్యంలో రెండో వార్డులోని తాతపాపనపల్లి, ఆబోతుపల్లి గ్రామాల్లో ప్రతీ ఇంటికీ పూల, పండ్ల మొక్కలు ఆదివారం పంపిణీ చేశారు.

గృహిణి ఆత్మహత్య



మమత (ఫైల్)

శివ్వంపేట(నర్సాపూర్): కుటుంబ తగాధాలతో గృహిణి ఆత్మహత్యకు పాల్పడింది. స్థానికుల వివరాల ప్రకారం మండలంలోని రూప్లా తండాకు చెందిన మోహన్‌కు కౌడిపల్లి మండలం రాయిలాపూర్‌కు చెందిన మమత(23)కు ఐదేళ్ల క్రితం వివాహమైంది. వీరు నర్సాపూర్ నివాసం ఉంటున్నారు. ఆదివారం ఇంట్లో జరిగిన చిన్నపాటి గొడవలో క్షణికావేశానికి లోనైన మమత ఒంటిపై కిరోసిన్ పోసుకుని నిప్పటించుకుంది. కుటుంబ సభ్యులు గాంధీ ఆస్పత్రికి తరలించగా చికిత్స పొందుతూ అర్ధరాత్రి మృతిచెందింది.

కుంకుమార్చన.. అన్నదానాలు



పెద్దశంకరంపేట(మెదక్): తిరుమలాపూర్‌లో సామూహిక కుంకుమార్చన

గణేశ్ నవరాత్రులు నేత్రపర్వంగా కొనసాగుతున్నాయి. ఆదివారం మండపాల్లో కొలువైన గణనాథుడు భక్తుల పూజలు అందుకుంటున్నాడు. మహిళలు కుంకుమార్చన చేయగా, మండపాలకు వచ్చిన భక్తులు పూజలతో పాటు హోమాలు నిర్వహించారు. అలాగే భక్తులకు మండపాల నిర్వాహకులు అన్నప్రసాద వితరణ చేశారు.



మెదక్ మున్సిపాలిటీ: పూజల్లో ఫ్రెండ్స్ బాల గణేశ్ మండలి సభ్యులు



అల్లాదుర్గం కాన్షీరాంనగర్ కాలనీలో పూజలు



టేక్మాల్(మెదక్): బొడ్మట్‌పల్లిలో పూజలు నిర్వహిస్తున్న చిన్నారులు



శివ్వంపేట(నర్సాపూర్): దొంతిలో అన్నదానం



చిన్నశంకరంపేట మండల కేంద్రంలో..



కొల్చారం(నర్సాపూర్): తుక్కాపూర్‌లో హనుమాన్ దేవాలయం వద్ద ..



రామాయంపేటలోని ఆర్యవైశ్య సంఘంలో వినాయకుడి వద్ద 216 రకాల నైవేద్యాలు



నిజాంపేటలో గణపతి హోమం ..



కౌడిపల్లిలో వినాయకునికి పూజలు